క్లుప్తంగా

23న దివ్యాంగులకు క్రీడా పోటీలు

భువనగిరిటౌన్ : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 23న ఉదయం 9 గంటలకు భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్స్ విభాగంలో 10–17 ఏళ్ల బాలబాలికలు, సీనియర్స్ విభాగంలో 18–35 ఏళ్ల స్త్రీ, పురుషులకు వేర్వేరుగా పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనే దివ్యాంగులు పుట్టిన తేదీ ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డు, ఆధార్, సదరం సర్టిఫికెట్ తీసుకురావాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, వైఎస్సార్ గార్డెన్ వెనుక భాగం, మెయిన్ రోడ్డుకు ఇరువైపుల హైదరాబాద్ చౌరస్తా వరకు, జలీల్‌పుర ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బొమ్మాయిపల్లి అండర్‌పాస్ నుంచి హైదరాబాద్ చౌరస్తా వరకు 33 కేవీ లైన్ షిఫ్టింగ్ పనుల కారణంగా ఆయా ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

బాధ్యతల స్వీకరణ

ఆత్మకూరు(ఎం): మండల ట్రాన్స్‌కో ఏఈగా ప్రవీణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏఈగా విధులు నిర్వహించిన ప్రభాకర రెడ్డి మోత్కూరు మండల ఏఈగా బదిలీపై వెళ్లారు. నూతన ఏఈ ప్రవీణ్‌ను, బదిలీపై వెళ్లిన ఏఈ ప్రభాకరరెడ్డిలను విద్యుత్ సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మధు, చారి, సోమవారం, బందయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

వలిగొండ : మండల కేంద్రంలో గురువారం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కమిటీనని ఎన్నుకున్నారు. మండల కమిటీ గౌరవ అధ్యక్షుడిగా చేగూరి నర్సింహ, మండల అధ్యక్షుడిగా ఉలిపే మల్లేశం, ఉపాధ్యక్షుడిగా నారి వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా బుగ్గ చంద్ర మౌళి, సహాయ కార్యదర్శిగా మల్గ రాములు, కోశాధికారిగా భిక్షపతితో పాటు మరికొంత మంది సభ్యులను ఎన్నుకున్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

రాజాపేట : మండలంలోని రఘునాథపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కీర్తి, సరితల జన్మదినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి, ఉపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి, ఎలగందుల వెంకటేష్, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

నిత్యాన్నదానం ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీబాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప మాలధారులకు ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మొగుదాల రమేష్‌సాహితీ దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విప్లవ్‌కుమార్, నర్సింహ, మహేష్, శ్రీను, మల్లేష్, రాజు, గణేష్, నర్సింహ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మోత్కూరు : ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మోత్కూరు ఎస్ఐ డి.నాగరాజు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ మల్లెపాటి శ్రీధర్, డైరెక్టర్ రమేష్, ఏజీఎం పల్లె వెంకట్, ప్రిన్సిపాల్ సదానందం పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

భువనగిరి రూరల్ : హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు అన్నారు. గురువారం స్థానిక రహదారి బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసిన పనులకే ప్రస్తుత ఎమ్మెల్యే మళ్లీ శంకుస్థాపనలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బారు బీరు మల్లయ్య, సందెల సుధాకర్, మాజీ ఎంపీపీలు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, కేశవపట్నం రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఏవీ కిరణ్ కుమార్, ర్యాకల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

జిల్లా కమిటీలో చోటు

రాజాపేట : మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ జిల్లా కమిటీలో చోటు దక్కిందని ఆ సంఘం మండల అధ్యక్షుడు సంపతి సుబ్బరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అసోసియేట్ అధ్యక్షుడిగా రాజాపేట ఉన్నత పాఠశాలకు చెందిన ఇప్ప సంజీవులు, ఉపాధ్యక్షుడిగా దూదివెంకటాపురం ఉన్నత పాఠశాలకు చెందిన వట్టికాడి స్వరూప, రాగుల రవీందర్, కార్యదర్శిగా పారుపల్లి ఉన్నత పాఠశాకు చెందిన పొట్టబత్తిని రాంప్రసాద్‌లు నియామకమైనట్లు తెలిపారు. వీరి నియామకం పట్ల మండ ల కమిటీ కార్యదర్శి గౌటె బాలరాజు, ప లువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సన్నాల సెంటర్లు వెలవెల

- రామన్నపేట మండలంలో మూడు సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- కొనుగోలు కేంద్రాల్లో అమ్మేందుకు రైతుల అనాసక్తి
- ఇప్పటి వరకు సేకరించింది 2833 బస్తాలే..

రామన్నపేట : సన్నరకం ధాన్యం కొనగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కేంద్రాలను ఏ ర్పాటు చేసింది. సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు ప్రభుత్వం బోనస్ రూ.500 ఇస్తోంది. ఐనా రైతులు సన్నధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొ నుగోలు కేంద్రాల్లో అమ్మేందుకు ఆసక్తి చూపడం లేదు. బహిరంగ మార్కెట్‌లో సన్న రకానికి డిమాండ్ ఉండడంతో సన్నరకం ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు లేదా బియ్యం పట్టించి అమ్ముకునేందుకే మొగ్గు చూపుతున్నారు. రామన్నపేట మండలంలో ఈ సీజన్‌లో రైతులు 30,105 ఎకరాలలో వరిని సాగు చేశారు. సన్నధాన్యానికి సంబంధించిన బీపీటీ 5204, కేఎస్ఎం–1638, ఆర్‌ఎన్ఆర్–15048, ఎంటీయూ 1262 చి ట్టిముత్యాల వంటి సన్నరకాన్ని సుమారు 3050 ఎకరాలలో సాగు చేసినట్లు అధికారులు అంచనా వేశారు.



కక్కిరేణి కొనుగోలు కేంద్రానికి నామమాత్రంగా వచ్చిన ధాన్యం



ధాన్యం రాక వెలవెలబోతున్న రామన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రం

సేకరించింది 2833బస్తాలే..

మండలంలో సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం మూడు ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసింది. రామన్నపేట, లక్ష్మాపురం, కక్కిరేణి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా రామన్నపేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో పదహారు మంది రైతులు, కక్కిరేణిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి ఆరుగురు రైతులు మాత్రమే ధాన్యాన్ని తీసుకొచ్చారు. లక్ష్మాపురం కేంద్రానికి ఒక్కరైతు కూడా సన్నధాన్యాన్ని తీసుకు రాకపోవడం గమనార్హం. ఇప్పటి వరకు రామన్నపేటలో 10మంది రైతులకు చెందిన 2078 బస్తాలను, కక్కిరేణిలో ఒక రైతుకు చెందిన 755బస్తాల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారు.

కొంత ధాన్యం ప్రైవేటుకే విక్రయించా

ఈ సీజన్‌లో పదిహేను ఎకరాల్లో బీపీటీ పంటను సాగు చేశాను. కొనుగోలు కేంద్రాల్లో ఆలస్యమవుతుందని వరి కోసిన వెంటనే కొంత ధాన్యం నేరుగా మిల్లులకు అమ్మాను. మరికొంత ధాన్యం కక్కిరేణి కొనుగోలు కేంద్రంలో పోశాను. ఇటీవల 755బస్తాలను తూకం వేసి ఎగుమతి చేశారు.



– పిట్ట కృష్ణారెడ్డి, కక్కిరేణి

క్వింటా రూ.2,450కి అమ్మాను

గ్రామంలో ఎనిమిది ఎకరాలు కౌలు తీసుకుని మొత్తం సన్నరకమే సాగు చేశాను. సన్న ధాన్యానికి డిమాండ్ ఉండడంతో వరి కోసిన వెంటనే నేరుగా మిల్లుకు తీసుకువెళ్లి అమ్మాను. మొత్తం 200 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాకు రూ. 2450 చొప్పున ధర చెల్లించారు.



– వేముల వెంకన్న, కౌలురైతు, కక్కిరేణి

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని హాజీపూర్ నుంచి మండల కేంద్రం వరకు గల బీటీ రోడ్డు రెన్యూవల్ పనులను, మైలారం కింది తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఆలేరు నియోజక వర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతామన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నారోగ్యంతో బాధపడుతున్న నర్సింహ రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, మార్కెట్ కమిటి డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ తిరుమల కవితా వెంకటేష్ గౌడ్, చీర బాల్‌రాజ్, రామిడి జంగారెడ్డి, మోకు మధుసూదన్ రెడ్డి,చీర సత్యనారయణ రామిడి రాం రెడ్డి, జూపల్లి శ్రీకాంత్, యావపూర్ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.



బీటీ రోడ్డు రెన్యూవల్ పనులు ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ అయిలయ్య

24న సదర్ సమ్మేళనం

రామన్నపేట : అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న రామన్నపేటలో సదర్ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్ష, కార్యదర్శులు తిరుగుడు మల్లికార్జున్, జంగిలి నర్సింహయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సదర్ సమ్మేళనం ఆహ్వాన పత్రికను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోచబోయిన మల్లేశం, తీర్పాల మల్లయ్య, బెల్లి లింగస్వామి, రేపాక లింగస్వామి, జెల్లెల పెంటయ్య, గోగు వెంకటేశ్వర్లు, మల్లేష్, బాత్క నరేష్, రేఖ యాదయ్య, ఐలయ్య, పోచబోయిన భద్రయ్య, దోమల సతీష్‌యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని కుంట్లగూడెం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా క్టర్ జయంత్, ప్రధానోపాధ్యాయులు ఎలిజిబెత్, ది వీస్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, వంశీకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

భువనగిరి రూరల్: అన్నివర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం చీమలకొండూరు – సికిందర్ నగర్, బండసోమారం – వీరవెల్లి బీటీరోడ్డు పనులన ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, పీఆర్ ఏఈ శ్యామ్ సుందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిలుగు సతీష్ పవన్, చిక్కుల వెంకటేశం, నానం కృష్ణా గౌడ్, చిన్నం శ్రీనివాస్, పల్లెర్ల నరసింహ, నుచ్చు నాగయ్య, బీస కష్టమూర్తి, శ్రీశైలం, పర్యరాములు, శోకం కష్టమూర్తి, మహేష్, సూరపంగా ఐలయ్య, కుమ్మరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

భువనగిరిటౌన్ : పట్టణం, మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి గురువారం పట్టణ కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆయా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు జినుకల బస్వయ్య, కార్యదర్శి చింతల యాదగిరి, నాయకులు వనం అశోక్, జినుకల బాషా, పొన్నమోని నర్సింహ, చింతల శంకర్, బాలకృష్ణ, కోసిన శంకర్, రామచంద్రం, చెక్క బస్వరాజ్, సహదేవ్, రాందాస్, రమేశ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు మొరిపిరాల, తుక్కాపురం, రహీంఖాన్‌పేట గ్రామాల్లో మత్స్య కార్మిక దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మత్స్యకార్మిక జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎద్దు వెంకటేశ్వర్లు, నియోజక వర్గ ఇన్‌చార్జ్ చామకూర నారాయణ, నాయకులు కల్వ ల నర్సయ్య, బెజ్జరబోయిన బాలయ్య, కల్వల సత్తయ్య, యాట మధు, మేడబోయిన పరుశరాములు, యాట నర్సయ్య, కల్వల నర్సయ్య, మేడబోయిన యాదయ్య, మేడబోయిన నరేష్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని ముత్తిరెడ్డి గూడెంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం గ్రామ అధ్యక్షుడు జోరుక ఎల్లేష్ ముదిరాజ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రాల రవి, గుర్రాల కిష్టయ్య, గుర్రాల రామకృష్ణ, గుర్రాల రవి, గుర్రాల పాండు, గంగరబోయిన రమేష్, శ్రీను, జహంగీర్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : మత్స్యకార్మిక జెండాను ఆవిష్కరిస్తున్న మత్స్యకారులు



చౌటుప్పల్ : జెండాను ఎగురవేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

వలిగొండ : మండలంలోని వెల్వర్తి గ్రామంలో గురువారం ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవాన్ని నిర్వహించారు. అదేవిధంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుర్రాల రాములు, నిమ్మల సురేష్, గనబోయిన మల్లేశం, కాశయ్య, శంకరయ్య, చంద్రం, లక్ష్మయ్య, రాములు, పెద్దలు, మధు, నవీన్,శేఖర్, పరుశురాములు పాల్గొన్నారు.

మత్స్యకార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

గుండాల : మత్స్యకార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ముదిరాజ్ మత్స్య కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు మల్లెబంతుల వెంకన్న అన్నారు. గురువారం మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్స్య కార్మికులకు చేప పిల్లలకు బదులుగా నగదును సొసైటీ ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాశబోయిన సోమయ్య, పోతరబోయిన అంజయ్య, పి.రాజు, నేరటి మహేష్, ఎం.సోమయ్య, సందీప్, వెంకటయ్య, వేణు, పరుశరాములు, వెంకన్న పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ–ఏలోకి మార్చాలి

చౌటుప్పల్ : ముదిరాజ్ కులస్తులను బీసీ – ఏ లోకి మార్చాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్‌బాబు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవంతో పాటు ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముదిరాజ్ సంఘం జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లకు న్యాయమైన హక్కులు, రిజర్వేషన్ ఫలాలు దక్కాలంటే తక్షణమే బీసీ–ఏలోకి మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పాశం కృష్ణయ్య, ప్రధానకార్యదర్శి పాశం రఘుపతి, ప్రతినిధులు పాశం శ్రీనివాస్, లింగస్వామి, యుగేంధర్, శ్రీను, జంగయ్య, రాజు, అంజయ్య, మహేష్, వెంకటేశం, శంకర్, రాజేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



సభ్యత్వాలను అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజు

భూదాన్‌పోచంపల్లి : పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యార్థులు తమ హక్కుల కోసం ఉద్యమిస్తే ప్రభుత్వం వారిని అనిచివేసే ధోరణి అవలంబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల మధు, శ్రవణ్, కార్తీక్, తరుణ్, మమత, సురేఖ, మధుప్రియ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రభుత్వాలు

భువనగిరిటౌన్ : కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని పంటలకు మద్దతు ధర ఇవ్వాలన్నారు. రైతులు అప్పుల భారంతో నలిగిపోతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. రైతు సమస్యల పై ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజ్ గౌడ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు, నాయకులు కోట రామచంద్ర రెడ్డి, బోయ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

చౌటుప్పల్ : బ్యాంకులు భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీఐ మన్మథకుమార్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఏపీజీవీబీ, స్టేట్ బ్యాంకుల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయా బ్యాంకుల మేనేజర్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఖచ్చితంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలారం సిస్టమ్ అందుబాటులో ఉంచుకోవాలని.. సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని సూచించారు. ఆ యన వెంట ఎస్ఐ లక్ష్మయ్య, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

చౌటుప్పల్ రూరల్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన గురువారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ కనకటి యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మందోళ్లగూడెం గ్రామానికి చెందిన గౌర్రె శ్రీనివాస్‌రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా ఇంట్లో మద్యం అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు ఇంట్లో తనిఖీ చేసినట్లు తెలిపారు. తనిఖీలో మద్యం బాటిళ్లు, బీరు సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

డబ్బులు ఇవ్వనందుకు కత్తితో దాడి

యాదగిరిగుట్ట: డబ్బులు అడిగితే ఇవ్వనందుకు ఓ వ్యక్తి మరో వ్యక్తిపై కత్తితో చేశాడు. ఈ ఘటన యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన షేక్ ఇమ్రాన్ ఈ నెల 19వ తేదీన పాత గోశాలలోని డార్మిటరీ హాల్‌లో విధులు నిర్వహిస్తున్న కసావు కుమార్‌ను డబ్బులు ఇవ్వాలని బెదిరించాడు. కుమార్ డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. దీంతో కోపోద్రిక్తుడైన షేక్ ఇమ్రాన్ తన వద్ద ఉన్న కత్తితో కుమార్‌పై దాడి చేశాడు. కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పట్టణ సీఐ రమేష్ గురువారం షేక్ ఇమ్రాన్‌ను తన ఇంట్లో అతడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

సంక్షిప్త సమాచారం

పిల్లలమర్రి రఘుపతికి నివాళి

చౌటుప్పల్ రూరల్: మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన చేనేత కార్మిక సంఘం నాయకుడు పిల్లలమర్రి రఘుపతి(76) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. రఘుపతి మృతదేహాన్ని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గంగాదేవి సైదులు, నర్సింహ, మోహన్, శంకర్, మధుకృష్ణ పాల్గొన్నారు.

రాచకొండను అభివృద్ధి చేయాలి

సంస్థాన్ నారాయణపురం: రాచకొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరుతూ రాచప్ప సమితి ప్రధాన సలహదారు కడారి అంజిరెడ్డి గురువారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. రాచకొండ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతిపత్రంలో కోరారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

మోత్కూరు : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బందెల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో రూ.12 లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీ సీఎం రేవంత్ రెడ్డి విస్మరించారన్నారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ నాయకులు చెడిపల్లి అజయ్, ప్రశాంత్, సురేందర్ ఉన్నారు.

మంత్రి, ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

రామన్నపేట : వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన సిరిగిరెడ్డి మల్లారెడ్డి గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంలను హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

చౌటుప్పల్ : ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్మసమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్ర శివకుమార్, స్వామి, చెక్క సాయి, నరేందర్ నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వలిగొండ : ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాజాపేట : గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు విజయలక్ష్మి అన్నారు. మండలంలోని దూదివెంకాపురం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహా చారి, వెంకటేశ్వర్లు, రవీందర్, శ్రీనివాస్, కనకయ్య, ఏలేందర్‌రెడ్డి, మధు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

చేరాల నర్సింహ ఆశయసాధనకు కృషి చేయాలి

భూదాన్‌పోచంపల్లి : సీపీఐ సీనియర్ నాయకుడు చేరాల నర్సింహ ఆశయసాధనకు కృషి చేయాలని ఆ పార్టీ మాజీ మండల కార్యదర్శి, గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పబ్బు యాదయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో చేరాల నర్సింహ స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గోడళ్ల భూషణ్, మునునూరి రాములు, మిర్యాల కృష్ణమూర్తి, సుర్కంటి సాయి రెడ్డి, సోమయ్య, బాలయ్య, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ జోలికొస్తే సహించేది లేదు



మాట్లాడుతున్న గొంగిడి సునీత

బొమ్మలరామారం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోలికొస్తే సహించేది లేదని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో ప్రజలను పీడించే పాలన కొనసాగుతుందన్నారు. తన సొంత నియోజకవర్గంలో సమస్యను పరిష్కరించే సోయి లేక ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ గూదే బాల్ నర్సింహ, గొడుగు చంద్రమౌళి, మన్నె శ్రీధర్, వెంకటేష్ గౌడ్, జూపల్లి భరత్, బాల్ సింగ్, తిరుమలయ్య,మనుక రాజు తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రవాహానికి అనుగుణంగా కాలువ నిర్మించాలి

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోని ఊర చెరువు అలుగు వరద నీటి ప్రవాహానికి అనుగుణంగా సర్వీస్‌రోడ్డు వెంట కాలువ నిర్మించాలని కోరుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్‌బాబు, పట్టణ కేంద్రానికి చెందిన న్యాయవాది తాడూరి పరమేష్‌లు గురువారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. అండర్‌పాస్ బ్రిడ్జి కోసం చేపట్టిన పనుల్లో భాగంగా ప్రస్తుతం నిర్మిస్తున్న కాలువ గతంలో నిర్మించిన కాలువ కంటే చాలా చిన్నదిగా ఉందని తెలిపారు. కాలువ వెడల్పు, లోతును పెంచి నిర్మించేలా చర్య తీసుకోవాలని కోరారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం టీడీపీ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కుందారపు కృష్ణమాచారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, పట్టణ అధ్యక్షుడు బైరు లక్ష్మయ్య, నార్ల రాజు, కల్లూరి నవీన్, లక్ష్మయ్య, మునుకుంట్ల రాంచంద్రం, తీగల కిషన్, మహేశ్ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో దూడ మృతి

భూదాన్‌పోచంపల్లి : కుక్కల దాడిలో దూడ మృతి చెందిన సంఘటన గురువారం పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. పట్టణ కేంద్రంలోని వెంకటరమణ కాలనీకి చెందిన బాత్క పర్వతాలుకు చెందిన పశువుల దొడ్డిలో దూడను కట్టేశాడు. ఉదయాన్నే పశువుల కొట్టం వద్దకు వెళ్లిన పార్వతాలు కొట్టంలో ఉన్న దూడపై పదుల సంఖ్యలో కుక్కలు దాడి చేయడాన్ని చూసి వాటిని తరిమికొట్టగా దూడ అప్పటికే మృతి చెంది ఉంది.

ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

యాదగిరిగుట్ట రూరల్ : ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తికి 108 సిబ్బంది కార్డియోపల్మనరీ రిసక్సియేషన్ (సీపీఆర్) చేసి ప్రాణాలు కాపాడారు. ఈ సంఘటన యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో గురువారం చోటుచేసుకుంది. మాసాయిపేటకు చెందిన సిద్దులు కుటుంబ కలహాలతో ఉరేసుకుని ఆత్మహయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు సిద్దులను కిందికి దించి వెంటనే 108 అంబులెన్స్‌కు సమచారం ఇచ్చారు. సిద్దులు స్పృహ కోల్పోయి, హృదయ స్పందన సరిగా లేక పోవడంతో 108 ఈఎంటీ అంబేద్కర్ అతనికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుంచి హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. 108 ఈఎంటీ అంబేద్కర్, పైలెట్ రాకేష్‌ను జిల్లా ఆస్పత్రి డీఎంఓ అభినందించారు. బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలను తెలియజేశారు.

సీపీఆర్‌పై అవగాహన అవసరం

భువనగిరి : ప్రతిఒక్కరికి సీపీఆర్‌పై అవగాహన అవసరమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సిద్దార్థ ఐటీఐ కళాశాలలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండె పోటు వచ్చినప్పుడు సీపీఆర్ ద్వారా ప్రథమ చికిత్స చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ విజయకుమార్,ప్రిన్సిపల్ మోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వైశాఖరెడ్డి, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, డైరెక్టర్ శేఖర్, సజావుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం

గుండాల : ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో ఇంటింటికీ సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు, భిక్షం, సోమయ్య, గాలయ్య, రామాచారి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు.మండలంలోని మైలారం గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి శ్రీశైలం, బాల్‌రాజ్, సత్యనారయణ, సాయిలు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.